




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 5, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# చరిత్రాత్మక ఘట్టం!

## ఒకేరోజు కులగణన, ఎస్సీల వర్గీకరణపై 'నివేదిక'లకు కేబినెట్, అసెంబ్లీ ఆమోదం

- ఎస్సీలకు క్రీమీలేయర్ సిఫార్సుకు మాత్రం కేబినెట్ తిరస్కరణ
- ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిద్దామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ రోజు తన రాజకీయ జీవితంలో మర్చిపోలేనిదని వెల్లడి
- దేశవ్యాప్త జనగణనలో కులగణనను భాగం చేయాలంటూ తీర్మానాన్ని ఆమోదించిన అసెంబ్లీ
- శాసనమండలిలో భట్టి ప్రకటన..
- రెండు 'నివేదిక'లకు ఆమోదం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండు కీలక సామాజిక ప్రక్రియలు మంగళవారం ఒకేరోజు పూర్తయ్యాయి. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే నివేదికతో పాటు ఎస్సీల వర్గీకరణ అంశంలో జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీ ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఆ తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన.. కుల సర్వే నివేదికలోని వివరాలతో కూడిన ప్రకటనను, ఏకసభ్య కమిషన్ నివేదికను అసెంబ్లీ ఆమోదించింది. మంత్రివర్గం, ఆ తర్వాత అసెంబ్లీలో ఈ రెండు అంశాలపై కూలంకషంగా చర్చ జరిగింది. తొలుత దాదాపు రెండున్నర గంటల పాటు అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన కేబినెట్ భేటీలో రెండు నివేదికలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీలో రెండు అంశాలపై వేర్వేరుగా దాదాపు ఎనిమిది గంటలకు పైగా చర్చ జరిగింది. కులగణన సర్వేపై సీఎం రేవంత్ అధికారికంగా ప్రకటన చేశారు. సభ చివరలో ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే)గా పాటిద్దామని పిలుపునిచ్చారు. ఈ రోజు తన రాజకీయ చరిత్రలో మర్చిపోలేనిదన్నారు.

### కులగణనపై వాదోపవాదాలు

సీఎం కులగణన ప్రకటన ప్రవేశపెట్టిన తర్వాత బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆ తర్వాత ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గతంలో నిర్వహించిన సమగ్ర కుల సర్వే (ఎస్‌కేఎస్)లోని గణాంకాలు, ప్రస్తుత సర్వే నివేదికలోని గణాంకాలపై వాగ్వాదం జరిగింది. అనంతరం కులగణన నివేదికను ఆమోదించిన అసెంబ్లీ.. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే చేపట్టనున్న జనగణనలో కులగణనను

(మిగతా 2వ పేజీలో)



## ఎస్సీల వర్గీకరణకు
# త్వరలో చట్టం

దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం.. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి






## మస్తాన్‌సాయి పోలీస్ కస్టడీకి ఏర్పాట్లు

లైంగిక వేధింపుల కేసులో ప్రశ్నించనున్న పోలీసులు

నేడు కోర్టులో కస్టడీ పిటిషన్ వేసే అవకాశం

ఫిర్యాదుదారు లావణ్యను మరోసారి విచారించిన అధికారులు

## ఎస్సీ వర్గీకరణకు
## బీఆర్ఎస్ సానుకూలం: కేటీఆర్

- వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్
- 2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి
- బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్



ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన వెల్లడించారు. 2001 సంవత్సరం నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరితోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరొక అస్థిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్, ఇతర సంఘాలకు కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉన్నారని

(మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్.. 8న ఓట్ల లెక్కింపు



## కాంగ్రెస్‌లో చేరిన
## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి

వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని కోరిన ఎమ్మెల్యేలు



## రాహుల్ గాంధీపై
# ప్రివిలేజ్‌మోషన్

### స్పీకర్‌కు బీజేపీ ఎంపీ లేఖ

న్యూఢిల్లీ:ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే లోక్‌సభలో సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.వాస్తవాలను వక్రీకరించిన భారత్ పరువు పోయేలా మాట్లాడినందుకుగాను రాహుల్‌గాంధీపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రక్రియ ప్రారంభించాలని స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు దూబే స్పీకర్‌కు ఒక లేఖ రాశారు. మేక్ ఇన్ ఇండియా ఫెయిలనందుకే చైనా భారత్‌ను ఆక్రమించిందని రాహుల్ అవాస్తవాలు మాట్లాడారని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.పార్లమెంట్ వేదికగా దేశం పరువు తీసేలా రాహుల్ మాట్లాడరని ఆరోపించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపించలేదని, కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదని దూబే గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో సోమవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్‌గాంధీ మాట్లాడారు. చైనా భారత్‌లో కొంత భాగాన్ని ఆక్రమించిందన్నారు. ఇంతేగాక విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ అమెరికా పర్యటనపైనా రాహుల్ విమర్శలు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తీరుపైనా రాహుల్ మాట్లాడారు. రాహుల్ ప్రసంగంలోని ఈ అంశాలన్నీ వివాదాస్పదమయ్యాయి.

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**దేశ గతిని మార్చే బడ్జెట్, ప్రజల జేబులు నింపే బడ్జెట్**

**చిరు వ్యాపారులు,రైతుల్లో ఆనందం**

**బీజేపీ రాష్ట్ర నాయకులు.. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**







కల్వకుర్తి ఊర్కొండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారులకు అనుకూలమైన బడ్జెట్ ఇది. అన్ని వర్గాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ కేటాయించడం దేశ ప్రజలు గర్వించదగిన విషయమని అన్నారు. సాధారణంగా బడ్జెట్ లు.. ప్రభుత్వ ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయని.. కానీ ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపే అందుకు..వారి పొదుపులను పెంచాలనే ఉద్దేశంతో తీసుకొచ్చినట్లు తెలియజేశారు. ఆయన నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఊర్కొండ గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు గోపి కి కొడుకు జన్మించిన విషయాన్ని తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరుశరాములు, బ్రహ్మాచారి, రాములు,వెంకట్ రెడ్డి, శివ వెంకటేష్,పూర్ణచందర్ రెడ్డి, వేణు నాయక్, శ్రీను,సందీప్,లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రథసప్తమి వేడుకలు

మిర్యాలగూడ , ఫిబ్రవరి 4:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీనాగ సాయి, దత్తాత్రేయ అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు అజయ్ త్రిపాటి ఆధ్వర్యంలో రంగులతో సూర్యుడి బొమ్మను గీసి నైవేద్యం వండి పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి రథసప్తమి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, విక్రం వాసు అంజిబాబు పద్మ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు




## వక్ఫ్ బోర్డు మస్జిద్ సరాయే మీరాలం రంజాన్ ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలి

**సబ్ కలెక్టర్ అమిత్‌కు మస్జిద్ ముసల్లియాన్ వినతి**

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 4:–( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణం పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలోనీ సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం నవంబర్ 16, 2024న ముగిసింది, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డు దన్నారు. బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రద్దయిన మస్జిద్ కమిటీ సభ్యులు ఎండి. అస్లాం, ముసల్లియాన్ షేక్ అబ్దుల్లా, ఎంఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహంగీర్, ఎండి.మోయిజ్, ఖాజా హమీదుద్దీన్, ఎస్కే.అయూబ్ పాల్గొన్నారు.



## కుర్మిద్ద తండాలో మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండా లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ముదురెచ్చ కిషన్ నాయక్ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం జరిగింది. మృతుడు కిషన్ నాయక్ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో కిషన్ నాయక్ భార్య శివలీల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్,గ్రామ కమిటి అధ్యక్షుడు హనుమంత్ నాయక్,గౌర్య నాయక్,పెద్ద బీము,సక్రూ,ప్రశాంత,గోపీ, పరమేష్,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట చరిత్ర, ప్రత్యేకతలు


**ఆసక్తికరమైన అంశాలు భక్తుల కోసం..!!**

**చరిత్ర కలిగిన పురాతనమైంది ఆలయం**

**దీనికి మూలం వాల్మీకి రామాయణంలో ఉంది.!**

**యాదగిరిగుట్ట క్షేత్ర పాలకుడిగా ఆంజనేయస్వామి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇక్కడ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఉంది. యాదగిరిగుట్ట చరిత్ర చాలా పురాతనమైనది. దీనికి మూలం వాల్మీకి రామాయణంలో ఉంది. ఇక్కడికి తెలంగాణ నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. యాదగిరిగుట్ట తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఈ ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. చరిత్ర కూడా ఆసక్తికరంగా ఉంది. విభాండక ఋషి కుమారుడు రుష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి. అతనినే హాదర్షి అని కూడా అంటారు. అతను నరసింహ స్వామి భక్తుడు. హాద ఋషికి స్వామివారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. అందుకని ఆయన తపస్సు చేశాడు.

### హాద ఋషి కి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం

హాద ఋషి తపస్సుతో.. స్వామివారు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నారు. అప్పుడు హాదర్షి.. స్వామివారు ఎల్లప్పుడూ ఇక్కడే కొలువై ఉండాలని కోరాడు. అలా స్వామివారు యాదగిరిగుట్టలో కొలువై ఉంటానని హాదర్షికి వరం ఇచ్చారు. యాదవుడు అనే ముని ఇక్కడ తపస్సు చేయడం వల్ల.. ఈ ప్రదేశానికి యాదగిరి అనే పేరు వచ్చిందని కూడా అంటారు. యాదగిరిలక్ష్మీనరసింహస్వామి దేవాలయం మొదట్లో ఒక చిన్న గుహలో ఉండేది. కాలక్రమేణా భక్తుల తాకిడి ఎక్కువవడంతో గుహను పెద్దదిగా చేసి ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం మనం చూస్తున్న ఆలయం చాలా పెద్దది. అందంగా ఉంటుంది. దీనికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి.

### యాదగిరిగుట్టలో మూడు రూపాల్లో స్వామి వారు దర్శనమిస్తారు

లక్ష్మీ నరసింహ స్వామి మూడు రూపాల్లో దర్శనమిస్తారు ఒకటి ప్రహ్లాద చరిత్రకు సంబంధించినది, హిరణ్య కశికుని సంబంధించిన తర్వాత స్వామివారు ప్రహ్లాదుడి కోరిక మేరకు ఉగ్రరూపాన్ని వదిలి ప్రసన్న రూపాన్ని ధరించి యాదగిరిగుట్టపై వెలిశాడు, అలా ప్రసన్న నరసింహస్వామి రూపకంగాను, యధాఋషికి దర్శనమిచ్చిన జ్వాల నరసింహస్వామి రూపకంగాను, యాదగిరికి వచ్చే భక్తులను అనుగ్రహిస్తూ ఉండే లక్ష్మీ నరసింహ స్వామి వారి రూపాల లోను భక్తులకు దర్శనమిస్తుంటారు, ఇక్కడ స్వామివారి పుష్కరిణికి కూడా ఓ ప్రత్యేకత ఉంది, దీనిని "విష్ణుకుండం" అని పిలుస్తుంటారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద నుంచి నిరంతరం తెలుగు బుక్కుతూ వచ్చే నీరు ఈ పుష్కరణలో చేరుతుంటుంది. అందుకే ఈ పవిత్ర జలాలతో ముందుగా శ్రావణమాచరించిన తర్వాతనే స్వామివారి దర్శనానికి భక్తులు వెళుతుంటారు

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో ఆలయం పునర్నిర్మాణం

యాదగిరి ఆలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మించింది. ఈ ఆలయ నిర్మాణం చాలా ప్రత్యేకగా ఉంటుంది. ఇక్కడ కృష్ణశిల ఎక్కువగా ఉపయోగించారు. ఆలయ గోపురాలు. మండపాలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు. ఇతర పండుగలు ఎంతో వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు. కేవలం తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా. ఏపీ. కర్ణాటక. మహారాష్ట్ర. తమిళనాడు కష్టాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తారు. హైదరాబాద్ నుంచి చాలా సులభంగా ఇక్కడికి చేరుకోవచ్చు రోడ్డు. రైలు మార్గాల ద్వారా ఎక్కువ మంది భక్తులు ఇక్కడికి వస్తారు.

**యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**




## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచెయ్యి

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:–( వార్త మిర్రర్) కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి ఇచ్చిందని

మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ నిర్మాణ బాధ్యులు డబ్బికార్ మల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన రాగిరెడ్డి వీరారెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా మొండి చెయ్యిచ్చి విద్యారంగాన్నీ నిర్వీర్యం చేసినదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేదా అని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి ఏమాత్రం సరిపోవన్నారు. దేశంలో విద్యా రంగానికి వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. తక్షణమే పున పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని సందర్భంగా హెచ్చరించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం యుజిసినీ తీసుకురావడం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా విద్యార్థులకు ఫెలోషిపులు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిధుల పెంపు ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇవి ఏమాత్రం సరిపోదన్నారు. నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. తక్షణమే బడ్జెట్లో సవరణ చేసే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, బాలికల కన్వీనర్ ప్రసన్న, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, సంపత్, మిర్యాలగూడ మండల కార్యదర్శి మణి, నాయకులు అనిల్, అఖిల్, శివ, బన్నీ, ప్రవీణ్ పాల్గొన్నారు




## చెప్పింది కుల గణన చేసేది కోతల గణన

**కుల గణన నివేదికపై వెల్లువెత్తుతున్న సందేహాలు**

**కుట్రలతోనే తగ్గించారని బీసీల మండిపాటు**

**బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్**

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:–కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన వివరాలు అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. బీసీ కులగణన వివరాలను పర్యవేక్షుయించి చుస్తే ఇది బీసీల కోసం చేసిన సర్వేకాదాని ఇతర ముస్లిం మైనార్టీలను ఇతర మతస్తులను బీసీలుగా చిత్రీకరించే సర్వే అని అర్థమవుతుందని బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్ కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటనలో ఆరోపించారు. బీసీల జనాభాను తక్కువ చూపించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని,కులగణన సర్వే పారదర్శకంగా చేయలేదని కేవలం మొక్కుబడిగా మాత్రమే చేశారని గుర్తు చేశారు. బీసీ లో ఉన్న యువకులు మేధావులు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉందని వారి మద్దతుతో బిజెపి బీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, బిజెపి నాయకులు సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు**

**మొత్తం 70 స్థానాలకు**
**ఒకే విడతలో పోలింగ్.. 8న ఓట్ల లెక్కింపు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నాడు జరగనున్నాయి. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పిస్తారు. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ సందడి చేయనున్నాయి. ఢిల్లీలో 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 699 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా సాగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం: కేటీఆర్

తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉన్న నిజాయతీని గుర్తించాం కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మద్దతు ఇచ్చామని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారని తెలిపారు. బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరి సరికాదంటూ బీఆర్ఎస్ శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ నిరసన దీక్ష హాస్యాస్పదం

**వ్యక్తిగత పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచడం ఒక చరిత్రాత్మక నిర్ణయం.. చిన్న పరిశ్రమల కు ఆపన్నాహస్తం ఈ బడ్జెట్**

**కేంద్రం బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేదని మాట్లాడ్డం కాంగ్రెస్ నేతల అవగాహనా రహిత్యం కు నిదర్శనం**

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి**

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 4 : భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి వర్గాలను బలపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఈరోజు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేక నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ తో ప్రవేశపెట్టిన అన్ని పథకాల్లో తెలంగాణా భాగస్వామి అని మరిచి మాట్లాడ్డం వారి అవివేకం. అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణ లో 125 అర్బన్ లోకల్ బాడీస్ కి అమృత్ పథకం ద్వారా నిధులు రాబోతున్నాయి. స్వనిధి పథకం తో లక్షల మంది స్ట్రీట్ వెండర్స్ కి లబ్ది చేకూరుతుంది. జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా కల్పిస్తుంది. పేద, మధ్య తరగతి రైతు సంక్షేమం కు బాటలు వేసింది కేంద్ర బడ్జెట్. రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ సమాఖ్య సహకార స్ఫూర్తిని గౌరవిస్తూ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పేరుతో రైతులకు రుణాలు కల్పిస్తుంది. అన్ని వర్గాల సంక్షేమ, అభివృద్ధి కి సమాతూకంగా బడ్జెట్ రూపాకల్పనా జరిగింది. ఆర్ బిఐ నివేదిక ప్రకారం యూపియే 10 సంవత్సరాల పాలనలో 2.9 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగితే, ఒక్క 2024 సంవత్సరంలోనే 4.9 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. 2014 నుంచి 2024 వరకు మొత్తం 10 సంవత్సరాల మోదీ పాలనలో 17.6 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వ్యవసాయ రంగంలో ఉపాధి కాంగ్రెస్ హయాంలో 16% తగ్గితే, మోదీ హయాంలో 19% అంటే 3% వరకు పెరిగింది. దేశం అంత బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తుంటే కేవలం ఓర్వలేని బీఆరెస్, కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే అంతిమ లక్ష్యం గా మోదీ నాయకత్వం లో ఎన్ డి యే ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామాన్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అర్వింద్ తో



పాటు తెలంగాణ బిజెపి ఎంపిలకు కేంద్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి జింబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్, జగిత్యాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జున్ను రాజేందర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ముద్దం రాము, సింగం పద్మ, పుష్ప రెడ్డి, మధురిమ, పిండేరు భానుప్రియ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ పోస్టర్ ఆవిస్కరణ

వార్త మిర్రర్ మల్లాపూర్ ఫిబ్రవరి 04 : ఈ నెల 9 తేదిన నిర్వహించే టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ పోస్టర్ ను టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లతోపాటు మల్లాపూర్ మండల యూనియన్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆవిస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల కోసం ఈ నెల 9న వేములవాడలో జరిగే మహాసభకు అత్యధికంగా జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రమేశ్, జిల్లా సెక్రటరీ కనుక సంజీవ్, సీనియర్ పాత్రికేయులు తోకల పవన్, కార్యవర్గ సభ్యులు పెంబి మహేశ్, మోర సతీస్, కొంపల్లి రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

## వరకట్నం వేధింపుకు పాల్పడిన ముగ్గురరిలో ఒకొక్కరికి 6 నెలల జైలు, రూ.1,500 జరిమానా

మిర్యాలగూడ , ఫిబ్రవరి 4:-(వార్తమిర్రర్) : వరకట్నం విధింపు కేసులో ముగ్గురికి 6 నెలల జైలు, ఒకొక్కరికి 15,000 రూపాయలు జరిమానాను స్థానిక ఒకటో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్ సుమభాలవిధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన ఫర్జానా భర్త అత్త మామ వరకట్నం కోసం వేధిస్తున్నారని 2019 లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు అప్పటి ఎస్ఐ కుర్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపీపీ సుధాకర్ వాదించారు.

# బోధి ధర్మ బయో ఎంజైమ్ ఫౌండేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**బయో ఎంజైమ్ ప్లాంటు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు, తిప్పన**





మిర్యాలగూడ ఫిబ్రవరి 4:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో బోధిధర్మ బయో ఎంజైమ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో నాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు, ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆయుర్వేద వైద్యాన్ని అందించడం, ఉచిత కిమందులు పంపిణీ అభినందనీయమన్నారు. ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం శాసనసభ సమావేశానికి వెళ్లారు. రెండు గంటల తర్వాత బయో ఎంజైమ్ ప్లాంట్ ను మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి ప్రారంభించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ రోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధిధర్మ ఆయుర్వేద పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ పండిట్ కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయుటకు నిర్ణయించినామన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ ఆయుర్వేద మందులతో ఎంత మొండి రోగాలన్న తగ్గించుకోవచ్చున్నారు. ఆయుర్వేదం అనేది పురాతన వైద్యం ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి ఆయుర్వేద వైద్యం మరుగున పడుతున్న సమయంలో పండిట్ శ్రీనివాస్ బయో ఎంజైమ్ ప్లాంటును ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలను ప్రకృతి పరంగా ఆయుర్వేద మందులతో క్యాన్సర్ జబ్బును తగ్గించే ప్రయత్నం అందర%శీ% అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ అవకాశాన్ని క్యాన్సర్ రోగులు వారి బంధుమిత్రులు కిఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఆయుర్వేద వైద్యులు సోమరాజు, సినీ నిర్మాత, నటుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, ఉపేందర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్రెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్మోహన్, ఆయుర్వేద డాక్టర్ సుప్రియ, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండా మాధవి, డాక్టర్ మునీర్, మాజీ సర్పంచులు గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి, సంతోష్ రాజ్, భీష్మ పాల్గొన్నారు



## లక్ష డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**లక్ష డప్పులు వేలగొంతుకలు**

**భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు**

దేవరకొండ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్ : లక్షడప్పులువేలగొంతుకలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 07 2025న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణకై హైదరాబాద్ నక్లెస్ రోడ్డు నుండి ట్యాంక్ బండ్ వరకు లక్ష డప్పులు వేల గొంతుకలు సంస్కృతిక ప్రదర్శన నిర్వహించే తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవరకొండ స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ నందు ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు దేవరకొండ నియోజకవర్గం నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించాం ఎస్ సి ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైనది ఎంఆర్పిఎస్ కు ఇప్పుడు సమాజమంతా మద్దతిస్తుందని తెలియజేశారు దేవరకొండ నియోజకవర్గంలోని మాదిగ మాదిగ ఉపకులాలు వేలాదిగా వెళ్లి లక్షల సంఖ్యలో సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## మెట్టుగూడలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4.. భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ మెట్టుగూడ డివిజన్ ఆధ్వర్యంలో మైలార్ గడ్డ ఎస్వీఎస్ చౌరస్తా వద్ద ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యునికి ఉపయోగ పడేలా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ధన్య వాదాలు తెలుపుతూ మోది చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ మెంబర్ శారద మల్లేష్, డివిజన్ ఆధేక్షలు ఆదర్శ్ ముదిరాజ్ , కో- కన్వీనర్ శెట్టి మహేష్ మరియు రాజేష్ నాయర్ , డివిజన్ కు సంబంధించినటువంటి బిజెపి సీనియర్ నాయకులు సత్తూరి రవి, హనుమంతు, యుద్ధవీరుల,అంజయ్య,గణేష్, రాజేష్ ముదిరాజ్,వరుణ్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్,సుధాకర్, సింహచలం బాబు,రాజేష్ నాయుడు,ముత్తు మంజుల, సరోజ,మల్లేశ్వరి ,నాగలక్ష్మి ,ఉదయ్,టైలర్ శ్రీనివాసులు, బుష్పక్ సీను,నవీన,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండలో అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**మృతుడు దేవరకొండ పట్టణానికి చెందిన ఉప్పునూతల వెంకటేష్‌గా గుర్తింపు**





దేవరకొండ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో స్థానిక తాటి కోల్ రోడ్ లో భాగ్యనగర్ వెంచర్ సమీపంలో వ్యవసాయం పొలం వద్ద గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు వేలాడుతున్నట్టు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించగా మృతదేహం దేవరకొండ పట్టణానికి చెందిన ఉప్పునూతల వెంకటేశ్ యాదవ్ (30)గా వారి బంధువులు గుర్తించారు. మృతుడి బంధువులు వెంకటేష్ యాదవ్ గత నాలుగు రోజులుగా ఇంటికి రావడం లేదని మంగళవారం నాడు పోలీసులకు సమాచారం అందించే కోణంలో పట్టణంలో అనుమానాస్పద మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని గుర్తించి వారి కుటుంబ సభ్యులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ గా వారి బంధువులు మాట్లాడుతూ ఉప్పునూతల వెంకటేశ్ యాదవ్ ఆత్మహత్య చేసుకునే అవకాశం లేదని వెంకటేష్ మృతిపై చలు అనుమానాలు ఉన్నాయని వెంకటేశు ను హత్య చేసి ఆత్మహత్య చిత్రీకరించారని వారి బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి సోదరుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి విచారణ చేపడుతున్నామని సిఐ నరసింహులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్సై మృతి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 04 : రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై శ్వేత మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా చిల్వ కోడూరులో చోటు చేసుకుంది, శ్వేత గతంలో వెల్గటూరు లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా డి సి ఆర్ బి లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కొక్కుల శ్వేత గొల్లపల్లి వైపు నుండి జగిత్యాల వస్తుండగా చిల్వకోడూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎస్సై శ్వేత తో పాటు బైక్ పైన ఉన్న మరో వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జగిత్యాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# మాదిగల పెద్దన్న రేవంత్ అన్న.. ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ

**ఓయూలో ఘనంగా ఎస్సీ వర్గీకరణ సంబరాలు**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4... మాదిగ, మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఏస్సీ వర్గీకరణ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి ,భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా, పార్లమెంటరీ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకి విద్య ఉద్యోగ అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి,ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డికి మాదిగ విద్యార్థులు, జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రత్యేకంగా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే వేముల వీరేశం, మాదిగ ఉద్యమాన్ని నడిపిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ఇతర పెద్దలందరికీ ప్రత్యేక మేధావులకి ధన్యవాదాలు అని, మనందరం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు పోవాలని విద్యార్థిని విద్యార్థులను కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాములు, పల్లె అర్జున్, పార్థు, సందీప్, శివ. సంతోష్,కళ్యాణ్ తదితరుల పాల్గొనడం జరిగింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని వినతి

### సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 4 : కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా గెలిపించి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల పక్షాన తమ హక్కుల కోసం గొంతు ఎత్తేదుకు తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ బలపరిచిన అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డిని గెలిపించాలని సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ లతో కలిసి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఏప్రిల్ 1, 2025 నుండి అమలు చేయనున్న యుపిఎస్ విధానాన్ని అడ్డుకోవడానికి సిపిఎస్ యూనియన్ ఎమ్మెల్సీ బరిలో ఉందని, ఇన్నా రెడ్డి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డి మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సేవ చేస్తూ ఉపాధ్యాయుల కష్టం తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని, ఉపాధ్యాయుల పెన్షన్ విధానాన్ని కార్పోరేట్ కరించిన వారున్నారని, ఒక వైపు స్థిరాస్తి వ్యాపార విస్తరణ కొరకు వస్తున్నారని ఉపాధ్యాయుల కష్టనష్టాలు తెలిసిన నాకు మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ నామినేషన్ దాఖలు ప్రక్రియలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఝూటా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ పార్టీ

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి
### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



దేవరకొండ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్ : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన మండల యువకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....యువతకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు.యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని,అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరఫున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం కొనసాగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా గడపగడకూ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని ఆయన విమర్శించారు. ఝూటా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతపల్లి సుభాష్,రేటినేని ముత్యపు రావు,రమావత్ తులిసిరామ్,ఇస్లావత్ అభిషేక్,బషీర్,హాబీబ్,పీటర్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04 : భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమితులై చౌటుప్పల మండలానికి విచ్చేసిన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రా రావు లకు ఆందోల్ మైసమ్మ గుడి వద్ద చౌటుప్పల్ మండలం అండ్ మున్సిపల్ బిజెపి పార్టీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించనైనది. అనంతరం డాక్టర్ నాగ%శీ% వర్షిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. దూడల భిక్షం గౌడ్, రమణ గోని శంకర్, కైరం కొండ అశోక్ కడారి కల్పన ఐల య్య యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేశం కంది లక్ష్మారెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, శాగా చంద్రశేఖర్ రెడ్డి, పబ్బు వంశీ, కట్ట కృష్ణ, మునగాల తిరు పతిరెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, వనం ధనంజయ, కడవేరి పాండు, మిరియాల రవి, కడారి ఐలయ్య, బడుగు కృష్ణ, నందగిరి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి, చింతల ఎల్లేష్,పందుల శరత్, సిలువేరు భాస్కర్, అంతటి శివ,పల్లె వెంకటేష్, తోకల సాయి, బాత రాజు ప్రవీణ్, ఇటుకల దామోదర్ రెడ్డి, అల్మాస్ పేట గౌతమ్,చెన్నగొని శివ,అయితగోని వినయ్, గట్టు పవన్, సంతోష్, సాయి, వల్లె వెంకటేష్, నాతి సురేష్,నందగిరి కార్తీక్, నూకల సాయి పాల్గొన్నారు.



### తార్నాకలో ప్రధాన మోది చిత్రపటానికి పాలాభిషేకం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 4 : సామాన్య ప్రజలకు ఉపయోగ పడేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం దీ ప్రదాని నరేంద్ర మోది చిత్రపటానికి లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉందని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్రెడ్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్, నాయకులు పోచయ్య యాదవ్, సుక్క గణేష్ ముదిరాజ్, వీరన్న, చరణ్, సుబ్బారావు, బిక్షపతితో పాటు పలువురు పాల్గొన్నారు.




### బిజేపి సికింద్రాబాద్ నూతన అధ్యక్షుడు భరత్ గౌడను సన్మానించిన మల్లికంటి వీరన్న

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 4: బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా నూతన అధ్య క్షుడిగా నియమితులైన భరత్ గౌడ్ ను మంగళవారం బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న తార్నాక డివిజన్ లో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తా ర్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, చరణ్ రాజ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్, నాయకులు వేణు యాదవ్, వెంకటేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, సుబ్బారావు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలకు తోడ్పడే సమాచార హక్కు చట్టం కమీషనర్ల నియామకం జరుగడంలేదు: ప్రొ. డాక్టర్ మోహన్‌రావు

### వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఒకరోజు సదస్సు.డా.మోహన్ రావు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 4 : కోటీ లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రజ స్వామ్య విజయానికి సుపరిపాలన అనే అంశంపై మంగళవారం ఒక రోజు సదస్సు నిర్వహించారు. డిపార్ట్మెంట్ హెడ్ డా. రజిని స్వాగతోపన్యాసం చేసిన అనంతరం మాట్లాడుతూ భారతదేశం వంటి ప్రజా స్వామ్య దేశంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటు పడాలన్నారు. అనంతరం ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ చైర్మన్, ఆచార్య పీ.మోహన్రావు మాట్లాడుతూ సుపరిపాలనకు సంభందించిన అంశాలను మన పురాణాలైన రామాయణ, మహాభారతం, కౌటిల్యుని అర్థశాస్త్రంలో వివరించారని చెప్పారు. సుపరిపాలనకు తోడ్పడే సమాచార హక్కు ప్రధాన కమీషనర్ల, ఇతర కమీషనర్ల నియామకాలు జరుగడంలేదు. దీని ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాచార హక్కును నిర్వీర్యం అవుతున్నాయని చెప్పారు. నేర చరిత కల్గిన రాజకీయ నాయకులతో సుపరిపాలన ఎన్నటికి సాధ్యం కాదన్నారు. ఓటర్లందరు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మంచి వారిని ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు అధికారాలను బదిలీ చేసి అదికార వికేంద్రకరణకు తోడ్పడాలన్నారు. శాసన సభలల్లో ప్రజల సమస్యలపై సకారాత్మక చర్చలు జరుగాలన్నారు. అవినీతి రహిత పాలనతోనే సుపరిపాలన సాధ్యం అన్నారు. అనంతరం పలువురు విద్యార్థుల అడిగిన ప్రశ్నలకు డా. మోహన్ రావు సమాదానాలు చెప్పారు. ఈ సందర్భంగా డా. మాదవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అద్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### ఓయూలో జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4.... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏర్పాటుకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో స్వీట్ పంచుకుకొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ స్వస్తి పలుకుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దామోదర రాజనర్సింహకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

### ఎస్సీ వర్గీకరణ కోసం నా కృషి ఎంతో ఉంది: వడ్లకొండ పరశురాం



సికింద్రాబాద్, వార్త ఫిబ్రవరి 4.. ఎస్సీ వర్గీకరణ కోసం తాను 1987 నుంచి వివిధ రకాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నానన్నారు. ఈ మేరకు ఆయన ఉస్మానియా యూని వర్సిటీలో మాట్లాడుతూ 1987లో మహబూబాబాద్ కేసముద్రం గ్రామంలో సర్పంచ్ గా జనరల్ సీట్ ద్వారా ఇండిపెండెంట్ పోటీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తాను ఎస్సీ వర్గీకరణ కోసం అనేక రకాలుగా ఉద్యమించడం జరిగిందన్నారు. వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు తీర్పును ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### కేంద్ర ప్రభుత్వం కోట్లాదిమంది ఉపాధి హామీ కార్మికుల పేర్లు తొలగించడం సిగ్గుచేటు-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గుజరాత్ వ్యాపారులపై ఉన్న శ్రద్ధ- కార్మికులకు పైన బిజెపికి లేదు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : జాతీయ ఉపాధి హామీ పథకం పై కేంద్రం కీలక ప్రకటన చేసింది, 2022- 24 మధ్యకాలంలో 1.55 కోట్ల మంది ఉపాధి హామీ కార్మికుల పేర్లను తొలగించినట్లు పార్లమెంటులో కేంద్ర సహాయ మంత్రి కమలేష్ వాసవాన్ వెల్లడించారు, కార్మికులపై ఎన్నో సాకులు చెబుతూ. నకిలీ. జాబ్ కార్డులు. గ్రామాల నుంచి కార్మికుల కుటుంబాలు తరలిపోవడం. సంబంధిత గ్రామాలను పట్టణాలుగా వర్గీకరించడం తదితర ఆశయాలు సాకుగా చూపుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కోట్లాది మంది ఉపాధి హామీ కార్మికుల పేర్లు తొలగించడం సిగ్గుచేటని అన్నారు, గుజరాత్ వ్యాపారుల మీద ఉన్న శ్రద్ధ ఉపాధి హామీ కార్మికుల పైన ప్రధాని మోడీకి లేదని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### విద్యార్థుల యోగ విన్యాసాలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ట్రినిటీ హైస్కూల్ లో మంగళవారం రోజున రథసప్తమి పురస్కరించుకొని విద్యార్థుల యోగ విన్యాసాలు సూర్య నమస్కారాలు ప్రదర్శించారు. ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రథసప్తమి పురస్కరించుకొని విద్యార్థుల చేత యోగ విన్యాసాలు సూర్య నమస్కరములు చేయడం వలన విద్యార్థులకు ఆరోగ్యంగా మానసిక ఉల్లాసంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు..





### శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 39,వ వార్షిక బ్రహ్మోత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,వ వార్డులో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 39,వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనారుషి స్వామి వారల కళ్యాణ మహోత్సవము పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం గోశిక కృష్ణ పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహా లక్ష్మి దంపతులు,మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, బొడిగే బాలక్రిష్ణ, నాయకులు బడుగు మాణిక్యం, బొబ్బిళ్ళ మురళి,బడుగు శ్రీరాములు, గోశిక వినయ్, అంజయ్య, గుర్రం పాండురఘం, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు

## గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు మాచర్ల రాజు, పగిడిమర్రి వెంకన్న, మేడిపల్లి శ్రీను, శీలం రమేష్, వంగూరి లక్ష్మి నారాయణ వారితో పాటు పలువురు నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను 6 గ్యారెంటీ ల పేరుతో చేస్తున్న మోసాలు, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలను ప్రజలు అసహించుకుంటున్నారని, అది చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీని విడామని తెలిపారు,వీరిని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి, ఒక్క సంవత్సరంలోనే తెలంగాణ ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు, తుంగతుర్తి నియోజకవర్గం లోనే కాదు తెలంగాణ వ్యాప్తంగా స్థానిక నాయకులు బిఆర్ఎస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు

# హర హర మహాదేవ శంభో శంకర శివనామ స్మరణతో మారుమ్రోగుతున్న శివాలయం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 4 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామము శివ భక్తులు 21 రోజులు అర్ధ మండలం దీక్ష స్వీకరించినారు ..శివరాత్రి కి ముందు 41 రోజులు మరియు 21వ రోజులు శివదీక్ష స్వీకరించిన శివ భక్తులు ప్రతి దినము ఉదయం మరియు రాత్రి దీక్ష నియామలు పాటించుచూ రుద్రాభిషేకం చేస్తూ శివుని పూజాస్తున్నారు. ఇట్టి దీక్ష స్వీకరించన భక్తులు కోరకు 41 రోజులు భిక్ష, ఆల్పాహారం శివ స్వాముల అన్నదాన వెల్ఫేర్ సొసైటి ట్రస్టు ద్వారా నిర్వహించుచున్నామని శివ దీక్ష స్వాములు అన్నదాన ట్రస్టు అధ్యక్షులు, కార్యదర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మినర్సయ్య తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత 15 సం. ల నుండి శివ దీక్ష తీసుకొన్న స్వాములకు ట్రస్టు ద్వారా భోజన వసతి కల్పించుచుకున్నాము ... మహాశివరాత్రి వరకు దేవాలయ%శీ% లో జరిగే పూజా కార్యక్రమములో శివదీక్ష స్వీకరించిన స్వాములు అందరూ ఫాల్గోనుచున్నారని, పూజా కార్యక్రమాలు విజయంతం చేయుచున్నారని, శంభో హార హార మహా దేవ శంభో శంకరా అనుచు శివుని కొలుచుచున్నారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శివ దీక్ష అన్నదాన సొసైటి కార్యవర్గం అంగడి భువనేశ్వర్, మోర గణేష్, బండారు ముత్తయ్య, యాదవనేని రాజలింగం, మండ రాజరెడ్డి, నామని శేఖర్, గోడ్డండ్ల శ్రీనివాస్ శివ స్వాములు అందరూ ఫాల్గొన్నారు.





## హస్తినాపురం డివిజన్లో వీధిలైట్ల ఏర్పాటుకు కృషి: కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్, 4 ఫిబ్రవరి : హస్తినాపూర్ డివిజన్ లోని వివిధ కాలనీలో విద్యుత్తు లైటులను బిగిస్తున్నట్లు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ తో పాటు వివిధ కాలనీలో విద్యుత్ లో లైట్లు బిగించడం జరుగుతుందని కార్పొరేటర్ తెలిపారు. ప్రతి కాలనీలో వెలుగులు ఉండే విధంగా సుమారు వంద లైట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేయించి విద్యుత్ లైట్లను బిగించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో హైమాస్ట్ లైట్లు కూడా మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కృష్ణా గౌడ్, గంధం శ్రీను, మమత, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఎల్బీనగర్,4 ఫిబ్రవరి : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. కార్పొరేటర్ పుట్టిన రోజు పురస్కరించుకొని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్పొరేటర్ లచ్చిరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకలు మీ అందరి సమక్షంలో జరుపుకున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని, నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష డప్పులు వేల గొంతుల విజయవంతం చేయాలి

## ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 04:( వార్త మిర్రర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రికలను ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంజెఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి మాదిగ ముద్దుబిడ్డ గొంతెత్తి డప్పు మోగిస్తూ ముందు ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు చింతకింది సుధాకర్, ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలరాజు, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు కలకొండ సంజీవ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ముత్యాల చంద్రకాంత్, వలిగొండ యాదయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు, వడ్డేపల్లి వంశీ, చెరుకుపల్లి కృష్ణ, జనగాం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటిఎస్ ట్రైన్ రైల్వే అధికారుల కీలక ప్రకటన

## లక్ష్మీనరసింహస్వామి భక్తులకు తీపి కబురు 20/- టికెట్ తో గంటలో చేరుకోవచ్చు...



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రానికి నగరం నుంచి రోజు దాదాపు 10 వేల మంది భక్తులు వెళ్తుంటారని అంచనా. ప్రస్తుతం రోడ్డు మార్గంలోనే భక్తులు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి దర్శనం కోసం వెళ్తున్నారు. హైదరాబాద్‌లో విపరీతమైన ట్రాఫిక్ కారణంగా గంట పాటు నగరం దాటేందుకే సమయం పడుతోంది. హైదరాబాద్ దాటిన తర్వాత మరో రెండు గంటలు ప్రయాణం. మొత్తంగా నగరం నుంచి యాదగిరిగుట్టకు నాలుగైదు గంటలు ప్రయాణానికే పోతుంది. బస్సుల్లో, ప్రైవేట్ వెహికల్స్‌లో వెళ్లాలంటే అధిక మొత్తం ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే తీపి కబురు చెప్పింది. గంట సమయంలోనే రూ.20 టికెట్‌తో యాదగిరిగుట్ట చేరుకోవచ్చు.ఘట్‌కేసర్–యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ట్రైన్ లైన్ డీపీఆర్ సిద్ధం చేశామని.. సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ వెల్లడించారు. ఈ రైల్వే లైన్‌కు రూ.650 కోట్లు ఖర్చవుతాయని.. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండోదశకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందన్నారు. త్వరలో చర్లపల్లి నుంచి మరిన్ని ట్రైన్లు, ఎంఎంటీఎస్‌లు నడుపుతామని స్పష్టం చేశారు.

## జాగృతి అధ్యక్షురాలిని కలిసిన బిఆర్ఎస్ నాయకుడు



అమంగల్ వార్త మిర్రర్ : హైద్రాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమనగల్ మహేష్ టిఆర్ఎస్ నాయకులు కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## సామాన్యుడికి ఉపయోగపడే బడ్జెట్ ప్రవేశపెట్టిన మోడీకి బీజేపీ శ్రేణుల పాలాభిషేకం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4.... భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ మెట్టుగూడ డివిజన్ ఆధ్వర్యంలో మైలార్గడ్డ ఎస్ వి ఎస్ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యునికి ఉపయోగ పడేలా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ధన్య వాదాలు తెలుపుతూ మోది చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ మెంబెర్ శారద మల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆదర్శ్ ముదిరాజ్ , కో- కన్వీనర్ శెట్టి మహేష్, రాజేష్ నాయర్ , డివిజన్ కు సంబంధించినటువంటి బిజెపి సీనియర్ నాయకులు సత్తూరి రవి, హనుమంతు, యుద్ధవీరుల,అంజయ్య,గణేష్, రాజేష్ ముదిరాజ్,వరుణ్ యాదవ్,శ్రీనివాస్ ముదిరాజ్, సుధాకర్, సింహచలం బాబు,రాజేష్ నాయుడు,ముత్తు మంజుల, సరోజ,మల్లేశ్వరి ,నాగలక్ష్మి ,ఉదయ్,టైలర్ శ్రీనివాసులు, బుప్పక్ సీను,నవీన,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఆవుల రక్షణకు రేడియం నెక్ బెల్ట్‌లను అమర్చిన వి.హెచ్.పి, భజరంగ్ దళ్ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 4 : భజరంగ్ దళ్ పట్టణ కన్వీనర్ పదం మహేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాత్రి వేళల్లో వీధులు, రోడ్లపై విచ్చలవిడిగా సంచరించే పశువులు, వాహనాలు ఢీకొనడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక ఆలోచనతో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎద్దులు మరియు ఆవులకు రేడియం నెక్ బెల్ట్‌లను అమర్చడం ఈరోజు ప్రారంభించాం. ఈ స్ట్రిప్స్ చీకటిలో మెరుస్తాయి మరియు రోడ్లపై పశువుల ఉనికిపై డ్రైవర్లను అప్రమత్తం చేస్తాయి. ఆవులపై రేడియం బెల్ట్‌లను బిగించడం వల్ల ప్రమాదాలను నివారించడమే కాకుండా వాటిని రక్షించిన వాళ్ళము అవుతాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బిట్టు, వి హెచ్ పి జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్, కో కన్వీనర్ విశ్వనాథ్, గోరక్ష ప్రముక్ దుర్గం కృష్ణ , సేవా ప్రముక్ రాజ్ వివేక్, రవీందర్, విష్ణువర్ధన్, విద్యానాథ్, విజయ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.




## ఆశ డే సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 4 : జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు, ఆశ డే సందర్భంగా బేటి బచావో బేటి పడావో గురించి అల్లిపూర్ పీ.హెచ్.సి లో, పి సి మరియు పి.ఎన్.డి.టి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పి సి, పి.ఎన్.డి.టి, ఎం టి పి (మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ) యాక్ట్ గురించి వివరించడం జరిగింది. మిషన్ శక్తి స్కీమ్ గురించి మహిళా సాధికారత గురించి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు గురించి, సఖి గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ ల గురించి, లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వారికి వివరించడం జరిగింది. మరియు ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసరు డా.సమిన తబస్సుమ్, మహిళా సాధికారత కేంద్రం టీమ్ బి. స్వప్న, కే.గౌతమి జెండర్ స్పెషలిస్ట్ పాల్గొనడం జరిగింది.



## డంపింగ్ యార్డ్ వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు పరిసర ప్రాంత ప్రజల వినతి

మిర్యాలగూడ ఫిబ్రవరి 4:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణం, గూడూరు గ్రామ శివారులోని డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కు మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలని పోరాడుతున్న ఇప్పటివరకు అధికారులు పాలకులు పట్టించుకోలేదన్నారు. డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేసేటప్పుడు చెత్తను రీసైక్లింగ్ చేసి కంపోస్టు ఎరువు తయారు చేస్తామని ప్రజలను నమ్మబలికి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల ఆందోళన చేస్తే వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారన్నారు. ఇక్కడ నుంచి తొలగించి ప్రాణాలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ వేడుకున్నారు. కార్యక్రమంలో రాంనగర్ (బంధం), పద్మావతినగర్, ఈదులగూడెం, గూడూరు, బాధలపురం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.